# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 05 | సంచిక : 045
పేజీలు : 08 | వెల: రూ.5/-
మంగళవారం
జనవరి 27, 2026
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net


## మేడారంలో క్యూలైన్ల ప్రారంభం



మేడారం శ్రీ సమ్మక్క–సారలమ్మ దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందుకు జరుగకుండా రూ.3 కోట్ల పంచాయతీ రాజ్ శాఖ నిధులతో నూతనంగా నిర్మించిన క్యూ లైన్లు, షెడ్డును మంగళవారం రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క) జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఇర్ప సుకన్య తదితరులతో కలిసి ప్రారంభించారు.
–వరంగల్ వాయిస్, మేడారం

# తల్లులారా.. దీవించండి

మేడారం మెరిసింది. ప్రపంచస్థాయి పుణ్యక్షేత్రంగా రూపుదిద్దుకుంది. ఉత్తరాదిలో జరిగే కుంభమేళాకు ఏమాత్రం తీసిపోని విధంగా దీనిని తీర్చిదిద్దారు. విదేశీయులతో పాటు దేశం నలుమూలల నుంచి భక్తులను ఆకర్షించేలా అద్భుతమైన కట్టడాలను నిర్మించారు. ఆధునీకరణ పనులు, శిలలతో సాలాహారాలు, ద్వార బంధాలు, గద్దెల సుందరీకరణ పనులను అందంగా తీర్చిదిద్దారు. మేడారం మెరిసేలా.. భక్తజనం మురిసేలా సమ్మక్క, సారలమ్మ గద్దెల ప్రాంగణాన్ని పునర్నిర్మించారు. కారడవిలో నవ మేడారం ముఖచిత్రం చూసి అందరూ అబ్బురపడుతున్నారు. ఆదివాసీల ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు, భక్తుల భావోద్వేగాలను గౌరవించి మేడారాన్ని అభివృద్ధి చేశారు. మహా జాతర ప్రాశస్త్యాన్ని మరింత ఇనుమడింపజేసేలా చేపట్టిన పనులు అద్భుత ఘట్టమనే చెప్పాలి. అయితే మేడారం జాతరకు ఆదివాసి గిరిజనులే కాకుండా ప్రపంచ నలుమూలల నుంచి గిరిజనేతరులు సైతం పెద్ద ఎత్తున తరలివచ్చి తల్లులను దర్శించుకుంటున్నారు. గతంలో కంటే భిన్నంగా చేసిన అభివృద్ధితో ఈ ఏడు కనీసం రెండు కోట్ల భక్తులు అమ్మవార్లను దర్శించుకుంటారని అధికార యంత్రాంగం అంచనా వేస్తోంది.
- వరంగల్ వాయిస్, మేడారం



- రారమ్మంటున్న మేడారం మహా జాతర
- శోభాయమానంగా వనదేవతల గద్దెలు
- కోట్లాది మంది దర్శించుకునేలా ఏర్పాట్లు
- తాడ్వాయి అడవుల్లో అద్భుతం
- గిరిజన మహా జాతరకు కొత్త రూపు
- గతం కంటే భిన్నంగా శాశ్వత పనులు

వివరాలు2లో..



8లో..

## గద్దెల ప్రాంగణంలో హాకా నృత్యం

- కళాకారులతో ఆడిపాడిన మంత్రి సీతక్క
- మేడారంలో సందడి చేసిన న్యూజిలాండ్ మావోరి తెగ ప్రతినిధులు



8లో..

## డెస్క్ జర్నలిస్టుల సంబరాలు

బాణా సంచా పేల్చి స్వీట్ల పంపిణీ

## వికసిత భారత్ లక్ష్యంగా కృషి

- బీజేపీ సోషల్ మీడియా ఇంచార్జి రతన్ నోముల
- రాష్ట్ర, జిల్లా నాయకుల సమక్షంలో బాధ్యతల స్వీకరణ



8లో..